.133

Reg. No. 757

అభినవసరస్వతి

యను నొక మాసపత్రిక.

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు

జానపాటి పట్టాభిరామశాస్త్రిచేఁ

బ్రచురింపఁబడుచున్నది.

జానపాడు.

సంపుటము 21 { 1929 సం॥ సెప్టెంబరు నెల } సంచిక 6

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు రు 25 0 0 సహాయులకు రు 5 0 0

పోషకులకు రు 10 0 0 చందాదారులకు 3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Janapadu by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
etc., etc.

ప్రధానపోషకులు.

౧ శ్రీ శ్రీ జగద్గురు విరూపాక్ష స్వాములవారు, కందూరు.
౨ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరి స్వాములవారు, కమలాపురం.
౩ ఛాకరాజు పరాంకుశరావుదేశాయిగారు. యాదవరం.
౪ రామసింగుగారు - నెల్లుట్ల.
౫ ఇనిగెల వెంకటధర్మారెడ్డి సర్దేశముఖుగారు - ఆత్మకూరు.

పోషకులు.

౧ రాజా వెంకటాద్ర్యప్పారావు, బహదరు జమీందారుగారు-నూజవీ
౨ గూడూరి వీరసాంబశివరావు సర్దేశపాండ్యాగారు, మానెకొండూర
౩ జాగర్లమూడి కుప్పుస్వామినాయఁడుగారు, కారంచేడు
౪ నెల్లుట్ల నరసింహారావుగారు, జనగాం
౫ లింగాల వెంకటరెడ్డి దేశముఖుగారు, కుందవరము
౬ రంగాచార్యులుగారు, ముక్త్యారు, దేశముఖు, మసీదుపల్లె.
౭ చారబుడ్డి రత్నారెడ్డిపటేలుగారు, న్యాలపోగుల
౮ రామయాంబికా పుస్తకభాండాగారము, లక్ష్మీనర్సాపురము.
౯ తంగెడ నరసింహారావుగారు, కరణం, మోర్జంపాడు.
౧౦ టి. లక్ష్మణసింగుగారు, జనగాం
౧౧ రాజా మంత్రిప్రగడ వెంకటహనుమంతరావు, రాఘవరావుగార్లు, లింగగిరి:
౧౨ పిశుపాటి వెంకటరాయశర్మగారు, కరవది
౧౩ శ్రీ శ్రీ జగద్గురు అభినవ విరూపాక్ష పీఠాధిపతులు, దుగ్గందూరు.
౧౪ శ్యామాపంతుల వెంకటేశ్వరరావుగారు, తహశీల్దారు, ఆరుమూరు.
౧౫ కొత్వాలి వెంకటేశ్వరరావుగారు, సంగెం
౧౬ లింగాల రంగారెడ్డి దేశముఖుగారు, గణపురం,
౧౭ రాజా కందుకూరు సూర్యప్రకాశరావు బహద్దరు, జమీందారుగారు-దేవిడి.
౧౮ సాకుంట కిషన్‌రావు దేశముఖ్ గారు, జగితాల.
౧౯ శ్రీమద్వెంకట శేషారెడ్డి రామచంద్రారెడ్డి దేశముఖుగార్లు, అల్లాదుర్గసంస్థానము.
౨౦ పరికాల వెంకటేశ్వరరావుగారు. పరకాల.
౨౧ మండ చినవెంకయ్యగారు, దండమూడి.

సహాయులు

౧ కాకుమాను హనుమయ్యగారు, నర్సారావుపేట
౨ మెదక్ కిషన్‌రావు దేశముఖుగారు, నల్లపల్లి
౩ బీరకాయల హనుమంతరావు దేశపాండ్యాగారు, రాయగిరి
౪ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి
౫ నెల్లుట్ల కేశవరావు దేశముఖుగారు, పాపురం.
౬ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రిగారు, చెన్నపట్టణము.
౭ పెద్దిభట్ల వీరయ్యగారు, ప్లీడరు బెజవాడ
౮ తిప్పరాజు కామేశ్వరరావుగారు, కరణం, దుగ్గిరాల

అభినవసరస్వతి.

సంపుటము ౨౧ | జానపాడు శుక్ల సం॥ భాద్రపదమాసము | సంచిక ౬

శ్రీ శ్రీ శ్రీ

జగద్గురువందనము.

శ్లో॥ శ్రీపుష్పగిరి సంస్థాన । రత్నభూషణభూషితం
నృసింహభారతీస్వామి । జగద్గురు మహం భజే॥

సీ॥ ఇరుపార్శ్వములనుండు • నురువేదవేదాంగ
ఘనసుధీంద్రులె మహా • మునులుగాఁగ
ఉభయపార్శ్వములందు • నుద్భాసితోద్యోగ
భరితులే యింద్రాది • సురలుగాఁగ
రెండుపార్శ్వములందు • వెండిబెత్తము లూను
వేత్రహస్తులె చండి • భృంగిగాఁగ
పార్శ్వద్వయంబునఁ • బ్రభవిల్లుమరశిష్య
గణములెల్లఁ బ్రమథ • గణముగాఁగ

గీ॥ చంద్రమౌళీశ్వరుండను • సచ్చిదాత్మ
ననిశ మర్చించు పుష్పశై • లాధినాథుఁ
బరమహంసను నరసింహ • భారతీంద్రు
శ్రీజగద్గురు కైలాస • శివునిఁగాఁగ
నరసి సాష్టాంగవందన • మాచరింతు.

సీ॥ ఎవ్వాని చంద్రమౌ • ళీశ్వరారాధనం
బఖిలార్తిగహనదా • వానలంబొ
ఎవ్వానివిమలజి • తేంద్రియవ్యాపార
మాత్మారిశైలవ • జ్రాయుధంబొ

ఎవ్వాని శమదమా ♦ ద్యైథితవైరాగ్య
మాశాభుజంగనా ♦ గాశనంబొ
ఎవ్వాని యద్వితీ ♦ యేశ్వరజ్ఞానంబు
నజ్ఞానతిమిరచం ♦ డాంశుధరుఁడొ

గీ॥ ఎవనిపావనదర్శన ♦ మవనియందు
చటులసంసారజలధిదా ♦ శరధిశరమొ
అట్టి నరసింహ భారతీ ♦ యతివరేణ్యు
నరసి సాష్టాంగవందన ♦ మాచరింతు.

సీ॥ ఏయతీశ్వరహస్త ♦ తోయజార్పితమైన
సలిలంబుసాగర ♦ సన్నిభంబొ
ఏజగద్గురుపాద ♦ పూజాభివాదంబు
పూర్ణతీర్థాటన ♦ పుణ్యదంబొ
ఏసంయమీంద్రున ♦ కిడిన భిక్షాన్నంబు
మేరుభూధరదాన ♦ భారసమమొ
ఏసాత్వికాగ్రణి ♦ యెనలేని శుశ్రూష
బహుమహాదానమై ♦ భవసమంబొ

గీ॥ అట్టి మహనీయగుణవంతు ♦ నధికశాంతు
పుష్పగిరి పీఠనాథుని ♦ బుణ్యమూర్తిఁ
బరమహంసను నరసింహ ♦ భారతీందు
నరసి సాష్టాంగవందన ♦ మాచరింతు.

సీ॥ ఆస్థానచర్చల ♦ నరవింద జలబిందు
భాతి నెవ్వనిమనో ♦ రీతి మెలఁగు
ఆమ్నాయములయందు ♦ నరవిందమధుపంబు
భాతి నెవ్వనిమనో ♦ రీతి మెలఁగు

హరిహరార్చనలందు ♦ శరలక్ష్యదృక్స్వాంతు
భాతి నెవ్వనిమనో ♦ రీతి మెలఁగు
త్యాగదానములందు ♦ నంబుదారుణజుల
భాతి నెవ్వనిమనో ♦ రీతి మెలఁగు

గీ॥ అట్టి యతిరాజపూజితు ♦ ననఘచరితుఁ
బుష్పశైలాధినాథుని ♦ బుణ్యమూర్తిఁ
బరమహంసను నరసింహ ♦ భారతీంద్రు
నరసి సాష్టాంగవందన ♦ మాచరింతు. 4

సీ॥ చంద్రమౌళీశ్వర ♦ సముచితార్చనలచే
భగవదారాధన ♦ పథముఁదెలిపి
కాలత్రయానూన ♦ కల్పితానుష్ఠాన
విధులచేఁ గర్మర ♦ విధులఁగఱపి
సతతాగమాంతాది ♦ తతవిచారంబుచేఁ
బరమార్థ సోపాన ♦ పథముఁజూపి
సకలధర్మములందు ♦ సమరసవృత్తిచే
నద్వైతమతతత్వ ♦ మరయఁజేసి

గీ॥ అరయఁ దీర్థప్రసాద మం ♦ త్రాక్షతలను
ననుదినంబును శిష్యులఁ ♦ దనుపుచుండుఁ
బరమహంసను నరసింహ ♦ భారతీంద్రు
నరసి సాష్టాంగవందన ♦ మాచరింతు. 5

ఇట్లు,

అవధాని పిశుపాటి సుబ్రహ్మణ్యశాస్త్రి,

శ్రీజగద్గురు పుష్పగిరి సంస్థాన విద్వాంసుఁడు.

—* కాశీప్రశ్నలకుఁ బ్రత్యుత్తరసంగ్రహము. *—

(సంస్కృతమునకుఁ బరివర్తనము)

—♦ ౬ విజయనగర పండితసమాజము ♦—

౮ వ సం॥ మొదలుకొని ఋతుప్రాదుర్భావముగులోపల స్త్రీలకును ౧౬ వ సం॥ మొదలుకొని ౨౦ సం॥ లోపలఁ బురుషులకును వివాహకాలము. శాస్త్రములయం దాపత్కల్పతచే రజోదర్శనానంతర వివాహమున కనుజ్ఞ యీఁబడినది. పరిస్థితినిబట్టి ౧౦ వ సం॥ మొదలుకొని స్త్రీలకును ౪౦ సం॥ ల పర్యంతమని పురుషులకును వివాహ నియమనము మంచిది.

స్వార్థనిరపేక్షులును శ్రుతిస్మృతిపురాణాది పూర్వాపరసందర్భ విదులును నగు ధర్మజ్ఞులకు సంకోచనాఖ్య ధర్మపరివర్తనము చేయుటకే యధికారమున్నది.

పెండ్లి చేసికొనవలసిన పిల్లయొక్క లక్షణములఁ బరీక్షించుట గలదుకావున దేశభేదమునుబట్టి వచ్చిన యవాంతరశాఖలవా రొకరితో నొకరు వివాహసంబంధము చేయఁగూడదు.

బ్రాహ్మణులలో విధవావివాహమును నియోగవిధియును కేవల శాస్త్రవిరుద్ధములే కాక నింద్యములుగూడ నయ్యెడిని.

అంత్యజుల యస్పృశ్యత జాతినిబట్టియే యేర్పడినది. వారిచే మన బావులలోని నీళ్లు తెచ్చుకొననీయఁగూడదు. దేవాలయాదుల యందును గ్రామాదులయందును దర్శనమయినను దూరమునుండియే చేయనీయవలయును. మ్లేచ్ఛులకంటె వీరు నికృష్టులనియే మా యభిప్రాయము.

భాగవతధర్మదీక్షచే బ్రాహ్మణత్వాది జాత్యంతరప్రాప్తి సంభవింపదు. యవనాదిజాతి జన్మసిద్ధమైనదే. ఎల్లజాతులవారికిని భక్తి యం దధికారమున్నది. ఒకజాతిధర్మములయందు మఱియొకజాతివారి కధికారము లేదు.

మ్లేచ్ఛసంసర్గులకు వర్ష చతుష్టయపర్యంతముఁ బ్రాయశ్చిత్తీయత కలదు. వ్యవహార్యతాదివిషయమున మతభేదమువలనను దేశభేదమువలనను వ్యవస్థచేసికొనునది. ముద్రితమైన దేవలస్మృతి ప్రమాణముకాదు. శూలపాణ్యుద్ధృత దేవలవచనముల కప్రామాణ్యములేదు.

మూఁడుతరములవఱకే వ్రాత్యసంస్కారము.

జాతి జన్మమునుబట్టియే యేర్పడును.

౯ నల్లాన్ చక్రవర్తులవారు.

౭ వ సం॥ మొదలుకొని ౨ సం॥ లు స్త్రీలకు వివాహము ప్రశస్తము. తరువాత ౨ సం॥ లు గౌణము. ౧౧ వ సం॥ అధమము. ౧౨ సం॥ మునఁ బ్రాయశ్చిత్తీయత. ఋత్వనంతరవివాహ మయోగ్యమే.

దేవలస్మృతికి మన్వాద్యేకవాక్యతాస్థలమందే ప్రామాణ్యము. అన్యత్ర లేదు. కనుకనే మ్లేచ్ఛసంసర్గుల నొక్క సం॥ వఱకుఁ బ్రాయశ్చిత్తముచేసి సంఘమునఁ గలుపుకొనుటలో విప్రతిపత్తి లేదు. తదధికకాల గత సంసర్గులను గలుపుకొనఁగూడదు.

అనేక పరంపరాతిక్రమమందును వ్రాత్యసంస్కారమునకు యోగ్యత యున్నది.

౧౦ చిత్తూరు పాఠశాలాధ్యాపకులు.

౭ వ సం॥ మొదలుకొని ౧౨ సం॥ పర్యంతము స్త్రీలకును ౩౦ సం॥ పర్యంతము పురుషులకును వివాహకాలము.

అవాంతరశ్రేణీవివాహసంబంధము నిషిద్ధము కాకున్నను నాచారమునకు విరోధమగుటవలన నప్రమాణము.

౧౧ ఎమ్. బి. సుబ్రహ్మణ్యంగారు.

రెండేండ్లలోపలఁ బెండ్లియైనదానికిని ఖననము నిషేధింపఁబడుటవలన స్త్రీల వివాహకాలమునఁ బూర్వావధి లేదు. పురుషులెనిమిదవయేట నుపనయనమయిన తరువాత నొక్కవేదము పూర్తిగాఁ

జదువుటతోడనే వివాహమున కర్హులగుదురు. పరిస్థితినిబట్టి ౧౧ యేండ్ల లోపల స్త్రీలకు వివాహము నిషేధించుట మంచిది.

౧౨ తిరుపతి విద్యాలయపండితు లందఱు

స్త్రీలకుఁగాని పురుషులకుఁగాని వివాహవిషయమునఁ జేయ వలసిన నియమ మిది. ఏమనఁగా, పదవసంవత్సరము మొదలుకొని స్త్రీలకును బదునెనిమిదవసంవత్సరము మొదలుకొని పురుషులకును వివాహము చేయవలయును. రజోనంతరవివాహ మాపత్కల్పమాత్రము. అదియు సంస్కారరూపము కాదు. రజస్వలయైన తర్వాతఁ బెండ్లియైన స్త్రీకిఁగాని దాని మగనికిఁగాని కర్మాధికారము లేదు.

అవాంతరశ్రేణులలోని పరస్పరవివాహసంబంధము శాస్త్రనిషిద్ధము కాకున్నను నాచారవిరోధమగుటచే నప్రమాణము.

స్వార్థనిరపేక్షులును శ్రుతిస్మృతిపురాణాది పూర్వాపరసందర్భవిదులును నగు ధర్మజ్ఞులకు సంకోచనరూపమైన ధర్మపరివర్తనముఁ జేయుటమట్టుకే యధికారము. కాని పతితుల శక్తినిబట్టి ప్రాయశ్చిత్తవిషయమునఁ బ్రవర్తనరూప పరివర్తనచేయుటకు సమర్థులు కావచ్చును.

బ్రాహ్మణులలోని విధవావివాహమును నియోగవిధియుఁ గేవల శాస్త్రసిద్ధములే కావు. నింద్యములుఁగూడ (నియోగవిధియనఁగా సభర్తృక భర్త్రాజ్ఞానుసారముగను విభర్తృక యత్తమామలయాజ్ఞ చేతను దేవరాదులతోడఁ గలసి సంతానము గనుట. వంశ మంతరింపనున్న సమయమున విధవయే కాక, పతి పుంస్త్వహీనుఁ డగుటనో మఱియొక హేతువునుండియో సంతు వడయంజాలని సధవయు బావలతోఁగాని మఱఁదులతోఁ గాని తదభావమునఁ దుదకుఁ బరిశుద్ధుఁడైన మఱియొక బ్రాహ్మణునితోఁ గాని కలసి ధవు నాజ్ఞాప్రకారము సధవయు, నత్తమామల యాజ్ఞాప్రకారము విధవయుఁ బుత్త్రులఁగని

వంశ ముద్ధరించుకొనుట పూర్వయుగములయం దాచారములో నుండెను. అప్పట్ల నాచారములోనుండిన యీ విధి ననుసరించియే యత్తయగు సత్యవతి యాజ్ఞాప్రకార మంబాంబాలికలు ధృతరాష్ట్ర పాండురాజులను, భర్తయగు పాండునాజ్ఞాప్రకారము కుంతీమాద్రులు యుధిష్ఠిర భీమార్జున నకుల సహదేవులను గని కులము నిలుపుకొనిరి. ఇట్టివి యింకను సెన్నియో యున్నవి. అట్టివిధి కలినిషిద్ధము. కనుకనే శాస్త్రసిద్ధమును నింద్యమును)

చండాలుర యస్పృశ్యతయుఁ గూపోదకాది వ్యవహారాయోగ్యతయు జాతినిబట్టియే యేర్పడినవి కాని వేఱుకాదు. వైఖానసాగమము విధించినట్లు దేవాలయాదులయందును గ్రామాదులయందును దూరమునుండియే వారికి దర్శనవ్యవస్థ చేయవలయును. మ్లేచ్ఛుల కంటెఁ జండాలురు నికృష్టులే.

భాగవతధర్మదీక్షచే బ్రాహ్మణత్వాది జాత్యంతరప్రాప్తి కానేరదు. యవనాదిజాతులు పుట్టుకతో నేర్పడినవే. సమస్త జాతులవారికిని భక్తియం దధికారమున్నది. సర్వత్ర సమానులైనను భాగవతధర్మదీక్షచే జాత్యుత్కర్షప్రాప్తికూడ నగునని కొందఱందురు. దేవలస్మృతి మన్వాద్యేకవాక్యతాస్థలమందే ప్రామాణ్యము. ఇతరత్ర కాదు. కనుకనే దేవలస్మృతియని ప్రకృతము ముద్రింపఁబడియున్న పుస్తకము ప్రమాణము కానేరదు. శూలపాణ్యుద్ధృతవచనములుమాత్రము ప్రమాణములే. మ్లేచ్ఛసంసర్గులకు ర యేండ్లపర్యంతము ప్రాయశ్చిత్తము విధింపవచ్చును. సంఘమునఁ జేర్చుకొనువిషయములో మతభేదమునుబట్టియు దేశాచారమునుబట్టియు వ్యవస్థచేసికొనవలెను. వ్రాత్యసంస్కారము మూఁడు పరంపరలవఱకే కర్తవ్యముకాని యంతకు మించినఁ గూడదు. జాతి పుట్టుకతోడనే యేర్పడును.

౧౩ రామపుర రాజపండితులు

స్త్రీలకు ౮ వ యేట మొదలుకొని రజస్వలయగువఱకు ౧౬ వ యేటనైనను వివాహము చేయవచ్చును. ౧౧ వయేట మొదలుకొని యే చేయవలయునని నియమించుటకూడ యోగ్యమే. పురుషులు ౧౨ వ యేడుమొదలుకొని ౪౮ యేండ్ల పర్యంతము వివాహము చేసికొనవచ్చును.

౧౪. మల్లాది రామకృష్ణచయనులుగారు, రాఘవశాస్త్రిగారు.

ఎనిమిదవయేట మొదలుకొని రజస్వలయగులోపల స్త్రీకిని ౧౬ వ యేడుమొదలుకొని ౫౦ ఏండ్ల పర్యంతము పురుషునకును శాస్త్రమును బట్టియుఁ బ్రకృతపరిస్థితినిబట్టియు వివాహము నియమింపఁ బడవలయును. రజస్వలావివాహము సర్వథా నింద్యము.

౧౫. మాళ్వాడీ బ్రాహ్మణమహాసమ్మేళనసభాపతులు.

స్త్రీల కెనిమిదేండ్లలోపలను రజోదర్శనానంతరమును వివాహము కూడదు.

౧౬. వాణీశర్మా-మిథిల.

పదవయేడు మొదలుకొని స్త్రీలకును ౧౬ వ యేడు మొదలుకొని పురుషులకును వివాహకాలము-ఋత్వనంతరవివాహము ముఖ్యముకాదు.

గంగాస్నానాది సామాన్య ప్రాయశ్చిత్తముచేఁగాని హరినామస్మరణాదికముచేఁగాని చేయఁబడిన శుద్ధివ్యవస్థాపనచేఁబంచమస్పర్శము పాపావహము కాకుండఁ బరిష్కరింపవలయును. కూపోదకగ్రహణవిషయమునఁ దారతమ్యరక్షణము సంభవింపదు. దేవాలయాదులయందు దేవదర్శనార్థమై యొక సదుపాయము చేయవలయును.

భాగవతధర్మదీక్షచే స్వజాతియం దుత్కృష్టుఁడగును గాని సర్వోత్కృష్టుఁడు కాఁడు. యవనత్వజాతి పుట్టుకచేతనే కాక హిందువులకుఁ గర్మముచేఁ గూడఁ గలుగును

దేవలస్మృతి మన్వాదులతో నేకీభవించునప్పుడే ప్రమాణము కాని యన్యత్ర కాదు. కనుకనే యేకవర్ష పర్యంతమున్న ప్రాయశ్చిత్తి

యతయందు విప్రతిపత్తి లేదు. ఒకసంవత్సరము మ్లేచ్ఛసంసర్గముచేసిన వారినే ప్రాయశ్చిత్తశుద్ధులఁజేసి సంఘమునఁ జేర్చుకొనవచ్చును. గాని తదధికకాల గత సంసర్గులను గలుపుకొనఁగూడదు. త్రిపూరుషపర్యంతమే వ్రాత్యసంస్కారయోగ్యత. క్వాచిత్కముగా దశపురుష పర్యంతమును గనఁబడుచున్నది.

౧౭. కురుగంటి వెంకట్రామశాస్త్రిగారు - తెనాలి.

ఎనిమిదవయేడు మొదలుకొని ౧౨ యేండ్లపర్యంతము స్త్రీలకును ౧౬ వ యేడు మొదలుకొని ౨౨ యేండ్లపర్యంతము పురుషులకును వివాహము యోగ్యము. స్త్రీల కంతకుఁబూర్వమును బురుషుల కంతకుఁ దరువాతను యోగ్యముకాదు. రజోదర్శనానంతరవివాహమాపత్కల్పముగా నైనను జేయఁదగదు వృషలీత్వబోధకవచనములచే రజోదర్శనానంతరము వివాహితయైన స్త్రీ శూద్రాతుల్యయనియుఁ దత్పుత్రుఁడు దాయభాగార్హుఁడు కాఁడనియు నవగతంబయ్యెడిని. స్మృత్యర్థనిర్ణయమునందే ధర్మజ్ఞుల కధికారము. సంకోచనమందుఁగాని పరివర్తనమందుఁగాని లేదు.

అవైదికదీక్షయందే యన్నిజాతులవారికి నధికారముగాని వైదికములైన యోంకారాదుల దీక్షయందుఁ గాదు.

నిబంధానుసారముగా దేవలస్మృతికిఁ బ్రామాణ్య ముండనే యున్నది. సంవత్సరపర్యంతము చేయఁబడిన మ్లేచ్ఛసంసర్గమునకుఁ బ్రాయశ్చిత్తము లేదు.

౧౮ మల్లయ్యశాస్త్రిగారు

వివాహము దాన సప్తపదీ సమావేశనాదిరూపమైనది. రెండేండ్లపిల్లనైనను దానముచేయవచ్చును. సమావేశనాదుల యందైతే ఋత్వనంతరమందును నది యోగ్యము. ఆపస్తంబాదిమతమందైతే సమావేశనాంగవిశిష్టమగు వివాహము ఋత్వనంతరమే. గృహ్యాసంగ్రహామతమందైన ఋతువున కొక్కసంవత్సరము ముందుగానే వివాహము యోగ్యమని యున్నది.

——(o)——

తంగెడ రామకృష్ణకవి స్వర్గయాత్ర

——— (:o:) ———

ఈయన గుంటూరుజిల్లా పల్నాడుతాలూకాలోఁ జేరిన మోర్జమపా డనునూరికరణమును నాఱువేలనియోగిబ్రాహ్మణుఁడును బల్నాటికిఁ బ్రసిద్ధకవియు ధనవంతుఁడును సనాతనధర్మనిరతుఁడును నై ప్రసిద్ధివడసి సుమారు ౭౦ సంవత్సరములకు మించినవయస్సున శుక్ల సం॥ భాద్రపద శుక్లప్రతిపత్తిథిని స్వర్గ మలంకరించెను. సంత్యక్తసనాతనధర్ములగు సంఘసంస్కర్తృనామధారకజను లందఱును సామ్రాజ్యశాసనసభలో వివాహగర్భాధానవయోనిర్ణయశాసనములు ప్యాసు చేయించుటకుఁ జేయుప్రయత్నములఁ దిలకించి ప్లేయార్డగు వేయించుటకుఁగాఁబోలు స్వారాట్సభకు సభ్యుఁడుగా నేగియున్నవాఁడు! యతిప్రాసరహితకవిత్వమును వ్యాపింపఁజేయు యత్నించువారిని శాసింపుమని సమవర్తికి సిఫారసు పంపింపఁగాఁబోలు నిష్పట్లఁజేయఁబడిన యీాయనస్వర్యాత్ర! అన్నింట నాత్మసదృశుఁడగు నాత్మజు నరసింహారావుగారి నాత్మీయస్థానమం దభిషిక్తుఁజేసి రామకృష్ణయ్యగారు భూమండలమును వీడుట ప్రాగుక్తకార్యనిర్వహణమునకే యని బంధుమిత్రాదులు వనవుటలు మాని పరమానందభరితులగుట బహుశ్రేయము.

సీ॥ ఘనుఁ డీతఁ డన సాటికరణాలలోపల
మేటియై పల్నాట మించినాఁడు.
పల్నాటి కీతండె ప్రథమాంధ్రకవియంచుఁ
బండితప్రస్తుతిం బడసినాఁడు.
గౌరీపరిణయాదిఘనగ్రంథముల వ్రాసి
క్షితిఁ బేరు స్థిరముగం జేసినాఁడు.

భూర్యర్థవంతుఁడై పుత్రపౌత్రులఁ గాంచి
తుదదాఁక సౌఖ్యాబ్ధిఁ దోఁగినాఁడు.
చచ్చు నంతదాఁక స్వసతీసుతాదులఁ
దనదునాజ్ఞలోన నునిచినాఁడు.
అట్టివానిస్వర్గయాత్రకు సంతోష
మందవలయుఁ గాని కుందఁదగునె ?

సీ॥ చదువుసంధ్యలు నేర్పి స్వసమానుఁ గావించి
స్వర్గంబునకుఁ బ్రీతిఁ జన్నవాఁడు.
పుత్రునకుం బుత్రపుత్రిక లుదయించి
రన్నంతపర్యంత మున్నవాఁడు
లక్షాధికారియై టీక్షించి నీపైనె
పెత్తనం బంతయుం బెట్టినాఁడు.
ఏకపుత్రుం డయ్యు నేలోపములు లేక
యిహసౌఖ్యముల నెల్ల నెనపినాఁడు.
ఇట్టివానిమృతికి నింతయుం గుందక
పారలౌకికంబు బహుఘనముగఁ
దీర్చి స్వర్గమందు స్థిరుఁ జేయు తండ్రీ నృ
సింహరాయ ! సుకవిసింహగేయ !

(ఈకవివతంసుని చరిత్రమంతయు వచ్చుసంచికలలో విపులముగ
వివరింపఁబడును.)

———(:o:)———

శ్రీగోదావరీ మండల వర్ణాశ్రమ ధర్మరక్షక మహాసభ

1929 సం॥రం జూన్ 3వ తేదీ సోమవారము తూర్పుగోదావరి జిల్లా అమలాపురం తాలూకా పాలగుమ్మి గ్రామములో బ్రహ్మశ్రీ జయంతి రామయ్యపంతులు బియ్యే., బియ్యల్., రిటైర్డు ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు, కప్పగంతుల రామశాస్త్రిగార్లు అధ్యక్షులుగానుండియు, పేరిసూర్యనారాయణమూర్తి శ్రీ తాతా కామేశ్వరశర్మగార్లు ఆహ్వాన సంఘాధ్యక్షులుగానుండియు, నడపిన గోదావరీ మండల వర్ణాశ్రమ ధర్మరక్షక మహాసభలో చేయబడిన తీర్మానములు:—

(1) శ్రీవిక్టోరియా మహారాణీవారియొక్కయు, తద్వంశీయులగు తదనంతర ప్రభువుల యొక్కయు, వాగ్దానముల ననుసరించి భారతీయ మతాచారవిరుద్ధములగు బిల్లులనెన్నడును శాసనసభలలో ప్రవేశపెట్టనియ్యగూడదనియు, ఇదివరలో ప్రవేశపెట్టబడిన శారదా బిల్లు మొదలగు విషయములలో పాలకవర్గసభ్యులు (Official members) అనుకూలముగా వోటు (Vote) నియ్యగూడదనియు, ఇతర సభ్యులలో అధికసంఖ్య గలవారాబిల్లుల నంగీకరించుట తటస్థించెనేని, దొరతనమువారు తమకుగల వీటో (Veto) అధికారమును సార్థకమగునట్లు వినియోగపరచి, ఆబిల్లుల నిరాకరింపబడునట్లు చేయవలెననియు నీసభవారు దొరతనమువారిని కోరుచున్నారు.

(2) "Sarada Marriage" బిల్లునుగూర్చియు 'Age of Consent' బిల్లునుగూర్చియు, హిందువులలో నూటికి ముగ్గురుమాత్రమే వ్యతిరేకాభిప్రాయము గలవారై యున్నారని, 'Age of Consent' కమిటీవారు వ్రాసినవ్రాతలు అసంగతములనియు, హిందువులలో అధికసంఖ్యాకులైన సనాతనధర్మపరాయణులందరును, ఆబిల్లుల విషయములో వ్యతిరేకాభిప్రాయముగలవారేయనియు, గర్భాధానవయోనిర్ణయ సమితివారి సంఘనిర్మాణక్రమము సరియైనది కాకపోవుటచేతను, వారివిచారణపద్ధతి క్రమమయినది కాకపోవుటచేతను, వారి తీర్మానములు పాక్షికములనియు, అవిశ్వసనీయములనియు, నీసభవారు అభిప్రాయ పడుచున్నారు.

(3) ఈనడుమ కాశీలోజరిగిన అఖిలభారతవర్షీయ బ్రాహ్మణ మహాసమ్మేళనములో విమర్శింపబడి నిర్ణయింపబడిన వివాహాది విషయక నిర్ణయముల నీసభవా రేకగ్రీవముగా అంగీకరించు చున్నారు.

(4) భారతదేశ పరిపాలనావిషయములో నికముందు పుట్టబోవు సంఘసంస్కరణాది నామములుపెట్టి ప్రజలమతాచార విషయములలో శాసనములుచేయు నధికారము, శాసనసభలకుగాని దొరతనమువారికిగాని లేదని విస్పష్టముగా తెలుపబడవలయునని బ్రిటీషు పార్లమెంటువారిని ఈసభవారు ప్రార్థించుచున్నారు.

(5) పురుషులకు ఉపనయనమువలెనే స్త్రీలకు వివాహము అవశ్యానుష్ఠేయ ధర్మసంస్కారముగనుక, స్మృతికర్తల వాక్యానుసారము, అష్టవర్ష బాలికావివాహములే శ్రేష్ఠములనియు ఎనిమిదేండ్లు దాటి రజోదర్శనముకాని కన్యకలవివాహములు గౌణములనియు, ఋత్వనంతర వివాహములు సర్వదా, సర్వథా నిషిద్ధములనియు ఈసభవారు తీర్మానించుచున్నారు.

(6) బాల్యవివాహములు బాలవితంతువుల సంఖ్యను హెచ్చించునవి కావనియు, శాస్త్రీయ ప్రవర్తనమువలన ఆయుస్తేజోవృద్ధి కలుగుననియు, అవివాహిత ప్రౌఢకన్యాజనసంఖ్య హెచ్చగుటవలన సంఘదురాచారములు మెండయి సంఘశ్రేయము సన్నగిల్లి హిందూ జాతీయతకు, ఉపక్షయము వాటిల్లుననియు యీసభవారభిప్రాయపడు చున్నారు.

(7) ప్రస్తుతము లెజస్లేటివు అసెంబ్లిలో సభ్యులుగానున్న హిందూసభ్యులు హరవిలాసశారదాగారి వివాహశాసనమునకు సమ్మతింపగూడదని యీ సభవారు కోరుచున్నారు.

(8) ఇకముందు శాసనసభలకు అభ్యర్థులుగా నుండగోరువారిలో మతాచారములకు సంబంధించిన యెట్టిశాసనములను, శాసనసభలలో ప్రవేశపెట్టమనియు, యితరులు ప్రవేశపెట్టినయెడల వాటిని

ప్రతిఘటింతుమనియు, ప్రమాణపత్రికల నిచ్చినవారికే వోటర్సు, వోట్లు నియ్యవలసియుండురని యీ సభవారు తీర్మానించుచున్నారు.

(9) పై తీర్మానములో నుదహరింపబడిన వివాహవిషయిక శాసనములనుగూర్చి భారతరమణీమణు లనేకులు, అనుకూలాభిప్రాయము కలవారై యున్నారని సంఘసంస్కారప్రియులు చెప్పునది సత్యము కాదనియు, అట్టిఅనుకూలాభిప్రాయముగల స్త్రీలు విదేశీయ విద్యాగంధలేశము కలిగిన స్వల్పసంఖ్యాకులు మాత్రమేయనియు, యీ సభవారి నిశ్చయాభిప్రాయము.

(10) పంచములు వైదికతాంత్రికాగమ ప్రతిష్ఠిత దేవాలయములలో ప్రవేశించుటను గూర్చియు, ప్రణవసహిత మంత్రగ్రహణము చేయుటనుగూర్చియు, మదనమోహనమాలవ్యాగారు, ప్రకృతము చేయుచున్న ప్రచారము శాస్త్రవిరుద్ధమైనదని యీ సభవారు నిశ్చయించుచున్నారు.

(11) హిందూమహాసభయని పిలువబడు సంస్థ శ్రుతి, స్మృతి శిష్టాచారములను ప్రమాణముగా గైకొనని ఆర్యబ్రహ్మసమాజకులతో నిండియున్నదగుటచేత ఆసభవారు చేయు మతాచారవిషయిక నిర్ణయములు సనాతనధర్మపరాయణులకు ఆదరణీయములుకావనియు, యీ సభవారు తీర్మానించుచున్నారు.

(12) పై తీర్మానములలో నుదహరింపబడిన బాల్యవివాహనిషేధక శాసనములు మొదటి తీర్మానములో సూచింపబడినప్రకారము నిరాకరింపబడక చట్టములుగా గ్రహింపబడుట తటస్థించెనేని, ధర్మమే పరాయణమను విశ్వాసముగల సనాతనధర్మతత్పరులు అట్టిచట్టముల ననుసరించి తమపవిత్రమతాచారధర్మములను, ప్రాణసంశయము కలిగినను, విడనాడజాలనివారగుదురని దొరతనమువారితో నీసభవారు వినయపూర్వకముగా విన్నవించుచున్నారు.

(13) ఈ మహాసభయొక్క ముఖ్యోద్దేశములను ప్రవర్తింప జేయుటకు శ్రీ గోదావరీమండల వర్ణాశ్రమ ధర్మరక్షకసంఘమను పేర నొకస్థాయిసంఘము అఖిలభారతవర్షీయ బ్రాహ్మణమహాసమ్మేళనమున కనుబంధముగా నుండునట్లు యిందుమూలముగా నిర్మింపబడినది. ఆ సంఘమున కీక్రింద పేర్కొనబడినవారు సభ్యులుగా నిర్ణయింపబడినారు. ఇతరసభ్యులు చేర్చుకొనబడుచుందురు.

(14) ఈక్రింద పేర్కొనబడినవారు కార్యనిర్వాహకసంఘముగా నిందుమూలముగా నేర్పరుపబడినారు.

జయంతి రామయ్యపంతులుగారు
బి యె, బి యల్, అధ్యక్షులు.
డొక్కా రామావధాన్లుగారు
ఉపాధ్యక్షులు
చావలి యజ్ఞేశ్వరసోమయాజిశర్మగారు
బి యె బి యల్., ప్రధానకార్యదర్శి
ఆకెళ్ళ సూర్యనారాయణమూర్తిగారు
సహాయకార్యదర్శి.
శ్రీ తాతా కామేశ్వరశర్మగారు.
కొంపెల్ల సుబ్బరాయశాస్త్రిగారు
కప్పగంతుల రామశాస్త్రిగారు.
కర్రా ఉమామహేశ్వరరావుగారు,
రామభట్ల అప్పన్నశాస్త్రిగారు.
పుల్య ఉమామహేశ్వరశాస్త్రిగారు.
పేరి సూర్యనారాయణమూర్తిగారు.
మంధా లక్ష్మీనృసింహంగారు.
ఆకెళ్ళ వెంకటసుబ్బారాయుడుగారు.
శ్రీపాద లక్ష్మీనృసింహశాస్త్రిగారు.
వెంపరాల సాంబశివశాస్త్రిగారు
గొర్తి పళ్ళయ్యశాస్త్రిగారు.
వాడ్రేవు గౌరీసోమశేఖరరావుగారు
ఘండికోట సుబ్రహ్మణ్యశాస్త్రిగారు.
ఏలూరిపాటి నృసింహసర్వతోముఖ
యాజిగారు.
భమిడిపాటి చయనులుగారు.

(15) కార్యనిర్వాహకసంఘము వర్ణాశ్రమ ధర్మరక్షణమున కవసరమైన నియమములను (Byelaws) చేయుచుండవలెను. అధమ పక్షము అయిదుగురు సభ్యులైనను లేనిచో కార్యనిర్వాహక సంఘము సమావేశము కాకూడదు. అవసరమునుబట్టి వారు సభ్యులసంఖ్య హెచ్చించుకొనవచ్చును.

(16) ఈసంఘమునకును, సభకును, అమలాపురము కార్యస్థానముగా నుండవలెను.

(17) ఈసభయొక్క ఉద్దేశ్యములను, తీర్మానములను, జనులకు బోధపరచి వారికి ఉద్బోధము కలిగించుటకై యీక్రింద పేర్కొన బడువారిని ప్రచారక (Propaganda) సంఘముగా నేర్పరచడమైనది.

ఈసంఘమునకు బ్ర॥ శ్రీ॥ పుల్య ఉమామహేశ్వర శాస్త్రుర్లు గారిని కార్యదర్శి (Secretary) గా నియమించడమైనది. యీసంఘ కార్యాలయము అమలాపుర్వంతాలూకా గంగలకుర్రు అగ్రహారములో ఉంచుటకు తీర్మానించబడినది. ఈసంఘమువారు చేయుకార్యమంతయు కార్యనిర్వాహక సభవారి విమర్శకు లోబడియుండవలెను.

—: ప్ర చా ర క స భ్యు లు :—

పుల్య ఉమామహేశ్వరశాస్త్రిగారు కార్యదర్శి	శ్రీపాద నరసింహశాస్త్రిగారు
రామాభట్ల అప్పన్నశాస్త్రిగారు.	శ్రీపాద విశ్వనాధశాస్త్రిగారు
కోంపెల్ల సుబ్బరాయశాస్త్రిగారు	శ్రీపాద చినవిశ్వనాధశాస్త్రిగారు
బులుసు అప్పన్నశాస్త్రిగారు	పిడపర్తి కృష్ణమూర్తిశాస్త్రిగారు
ఘండికోట సుబ్రహ్మణ్యశాస్త్రిగారు	మంధా నృసింహశాస్త్రిగారు
వెంపరాల సాంబశివశాస్త్రిగారు	గోవిందరాజుల హరిశ్చంద్రరావుగారు
వడ్డమాని వరహాలశాస్త్రిగారు	మొరిటాల వెంకటరత్నంగారు
	ఆకెళ్ళ వెంకటసుబ్బారాయుడుగారు

ఇంకా యితరులను చేర్చుకొనుటకు యీ సంఘమువారి కధికారముకలదు.

శ్రీగోదావరీ మండల వర్ణాశ్రమ
ధర్మరక్షక సంఘకార్యస్థానము;
అమలాపురం,
తూర్పు గోదావరి జిల్లా.

3—6—1929.

జయంతి రామయ్యపంతులు
బి యె., బి యల్.,

కప్పగంతుల రామశాస్త్రి
అధ్యక్షులు

చావలి యజ్ఞేశ్వరసోమయాజిశర్మ
బి యె, బి యల్., కార్యదర్శి.

శా॥ అంబా? యీరుజయన్న నీ కలలులాయంబో? బిడాలంబొ? యా
లంబున్ జేసి మరల్పఁగావలెనె ? హేలామాత్రసాధ్యంబు, నీ
చం బీరోగము నీకటాక్ష మటువీసం బేసియుం జాలు దీ
నిం బోకార్పఁగ, మత్కుమారునకుఁ గాంతింగూర్పఁ, గామేశ్వరీ॥

శా॥ సృష్టింపన్ భరియింప శక్తిగలనీదృక్కోణపుంగల్మి, కే
కష్టం బీరుజ మాన్పుటన్న, గళలగ్నక్ష్వేళుఁ డీశుండు నీ
దృష్టిం జేసియెకాదె మృత్యుజయ మర్థిన్ జేసి వర్ధిష్ణుఁడై
పుష్టింగాంచెఁ, గటాక్షముంచి కొమరున్ బోషింపు కామేశ్వరీ ॥

శా॥ రక్షింపంగల వే నెఱుంగుదును గ్రూరమ్మైనయీరోగముల్
శిక్షింపంగల, వంతెకాదు కొమరుల్ జేకొమ్ముద మ్మొప్పఁగా
వీక్షింపంగల, 'వింటివే'ల్పనుచు మాపెద్దల్ వృథాగొల్చిరే ?
సాక్షాత్కల్పక మీవు, పుత్రు మనుపన్ జాగేల ? కామేశ్వరీ ॥

మ॥ వయ సిప్డేఁబది దాఁటు నావిషయమై ప్రార్థింపఁగాఁబూనుచో
నయవేదుల్ విని సమ్మతింపరు, సరే; నాపుత్రునిన్ గుట్టినిన్
దయతోఁ బ్రోచుట సర్వసమ్మతముకాదా? తల్లి? కొంకేల? బల్
రయమొప్పన్ రుజ మాన్చి చేవ నిడి కుట్టిన్ బ్రోవు కామేశ్వరీ॥

శా॥ పాలన్ ముంచిన, నీట ముంచినను నీపాదంబె దిక్కమ్మరో ?
చాలు న్మూలము లేనియీరుజను 'నిష్కాసింతు' వంచెంచి ప
ద్యాల న్నీపయిఁజెప్పినాఁడ, నపహాస్యత్వమ్ము చేకూర్తువే ?
చాలున్ జాలు రుజాపనుత్తికి నిఁకం జాగేల ? కామేశ్వరీ ॥

శా॥ ఆరోగ్య మ్మలరారునాయువులు సౌఖ్య మ్మిచ్చు, నారోగ్యవి
స్తారంబై యెసలారుసంతతియె మోదం బిచ్చు, నారోగ్యదు
ర్వారంబై తనరారుసంపదయె సర్వ మ్మిచ్చు నారోగ్యమే
కోరంగాఁబడె నాదుసంతతికి నీకున్ మ్రొక్కి కామేశ్వరీ ॥

శా॥ నీపై భారము వెట్టి యీశతకము న్నీకిచ్చితిన్ దీని నిం
కీపై వ్యాపృతి నందఁజేసెదను నీవే కీర్త్యకీర్తుల్ రుజా
సాపత్న్యంబుఁ దొలంచి యాయువునెడన్ సంపూర్ణతన్ బెంచి స
ర్వాపత్తుల్ దొలఁగించి పుత్రు మనుపం బ్రార్థింతుఁ గామేశ్వరీ॥

శా॥ రక్తిన్ జెందఁగ ముక్తిఁబొందఁగ రుజారాహిత్య మింపొందఁగా
భక్తిన్ జిందఁగ నాకు సర్వమునకున్ బద్యమ్ములే దిక్కు నా
వ్యక్తావ్యక్తత లీ వెలుంగుదువు బాల్యమ్మాదిగా, రోగని
ర్ముక్తుం బుత్రు నొనర్పు మీశతక మామోదించి కామేశ్వరీ॥

శా॥ అంబా? యీశతకావసానసమయమ్మందున్ యతీశుండు వ
చ్చెం బూజించితి మద్గృహమ్మునన నిల్చెం గొన్నినా, ళ్ళప్డు శ్వా
సంబున్ గాసముఁ బుత్రి నొంచుతటి, తత్సంయమ్యధీశాంఘ్రినీ
రం బిం తిచ్చితిఁ బైని గన్పడె సుఖారంభంబు కామేశ్వరీ॥ ౧౦౩.

మ॥ ఒకపక్షమ్ము గతించె నిప్పటికి నంతో యింతో యేమందొ పు
త్రకు నాకించుచునుంటి, సౌఖ్యముగఁ గుక్షిం డొప్పచున్ బారశా
లకుఁ దానై చనుచుండె, నీవ యతిలీలన్ బ్రోచితం చెంతుఁ బు
త్రకు నారోగ్యము శాశ్వతంబుసలుపన్ బ్రార్థింతుఁ గామేశ్వరీ॥

శా॥ దేవబ్రాహ్మణభక్తి యీయుగమునందే తక్కువై పోయె నిం
దేవాఁడేనియు మగ్నుఁడౌ నెడల "వీఁడే వాతులుం" డంద్రు పై
నీవున్ వారికి సాయమౌ నెడల వేఱే చెప్పనా? భక్తపా
ట్లోవిశ్వాంబ? కుమారు మన్చి నను ధన్యంజేయు కామేశ్వరీ॥౧౦౫

మ॥ కలికాలమ్మునఁగూడ వేలుపుఁగృపల్ గష్టమ్ములం దీర్చుటల్
గల దన్నందుకు నిద్ది లక్ష్య మయినంగావచ్చు నీరోగదు
ర్బలమున్ మాపి కుమారునిన్ మనిచి మేల్ప్రఖ్యాతి నైకొమ్ము, న
న్నలరన్ జేయుట కీర్తికిం దెరవు సుమ్మా? యమ్మ? కామేశ్వరీ॥

శా॥ గోచారాదిక మింతకన్న నిఁకమున్ గ్రూరమ్ముగానున్నటుల్
దోఁచున్, నీకరుణాకటాక్ష మది పుత్రుం బ్రోవనున్నప్డు డా
యీచారమ్ముల లెక్క యేమి? యభయంబే యింక మాకున్, సుఖ
ప్రాచుర్యంబ భవిష్యదర్థమని సంభావింతుఁ గామేశ్వరీ॥ ౧౦౭

శా॥ శాంతిన్ జెందినయట్టులుండి మరలన్ శౌర్యంబు చూపించె మొ
న్నంతో యింతయొ యీరుజాప్రసరణం; బడ్డట్లు వారించి నీ
స్వాంతం బేమనెనొక్కో? బండ యిది, యీచండాలరోగంబు త్వ
త్ప్రాంతంబంద యడంచిపట్టవలె భద్రం బంబ? కామేశ్వరీ॥

శా॥ అంబా? పద్యమె చెప్పఁగోరి యొకపద్యంబేనియుం జెప్ప వాం
ఛం బూరింపనివాఁడు లేఁడెచట నోశర్వాణి? నీమీఁదఁ బ
ద్యంబుల్ నూటికి మించఁజెప్పితిని బుత్రారోగ్యసంసిద్ధి వే
గం బాటిల్లుత, నీకృప న్నెగడుతన్ గావ్యంబు కామేశ్వరీ॥

శా॥ 'ఈపద్యమ్ములపుట్టు విట్టి, దివి యీకృత్యమ్ము సాధించె, నే
రీపద్యాళిఁ బఠింత్రు శ్వాసరుజ వారేనాఁడునుం గాంచ' రం
చేపట్లన్ గొమరుండు శిష్యులును సర్వేద్యమ్ముగాఁజెప్పికో
నీపద్యమ్ములకున్ జయ మ్మొసఁగు మోయీశాని? కామేశ్వరీ॥

మ॥ చెపుడేనిన్ గలిగింపు మమ్మ? సుతుపైఁ జేసాచు మార్జాలపున్
రవమేనిం దొలఁగింపు మిద్ది పితృకర్ణస్ఫూర్జథుప్రాయ, మీ
రవ మేతండ్రి సహించు? దీని మదగర్వ మ్మాడ్చి మత్పుత్రకున్
శివమారోగ్య మొసంగి ప్రోవఁదగదే? శ్రీమీఱఁగామేశ్వరీ॥ ౧౧౧

మ॥ జననీ? నీకృపకల్మి శత్రువుల నిచ్చల్ గెల్చితింగాని పు
త్రుని బీడించెడి శ్వాసరోగమయశత్రున్ గెల్వలేనైతి నిం
దనుకన్; దీని కుపాయమ్ముం దెలిపి నాతాపమ్ముఁ బోకార్చి కు
ఱ్ఱని కారోగ్య మొసంగు మియ్యదియ నిన్ బ్రార్థింతుఁ గామేశ్వరీ॥

శా॥ ఏకార్యమ్మున కేను బూనినను దల్లీ? నీదయోద్రేకసు
శ్రీకల్మిన్ దనయంతఁ దా నయినటుల్ సిద్ధించుచుటేకాని యీ
చీకా కిప్పటి కే నెఱుంగ, నెటులో చేపట్టి రక్షించుటల్
నాకు న్నీకును నాకుమారునకు ధన్యత్వమ్ము కామేశ్వరీ॥ ౧౧౩

శా॥ ఎన్నన్ గుఱ్ఱనిజాతకం బొకటి కా దీశాని; నీజాతక
మ్ము న్నాజాతక మిన్ని చక్కఁబడినం బూర్ణమ్ముగుంగోర్కి యం
చు న్నాకున్ విదితంబ, నీకరుణ కెచ్చో లే దసాధ్యంబటం
చు న్నానమ్మిక బిడ్డపైఁ గరుణ వచ్చుంగాక కామేశ్వరీ॥ ౧౧౪

శా॥ లే కెన్నాళులో లేక లేకయె భవల్లీలాకృపావాప్తిచే
నీకుఱ్ఱం డుదయింప నేమిటికి? వీఁ డీలాటి ఘోరామయ
ప్రాకట్యమ్మునఁ జిక్క నేమిటికి? నాపాపంబొ? నీలోపమో?
నా కీతాపము వాపకుంటివిగదా? నాతల్లి? కామేశ్వరీ॥ ౧౧౫.

శా॥ సన్యాసంబు వహింపు మందువా? గృహాసక్తిన్ విసర్జించి యీ
యన్యాయమ్మును జూడఁజాల కెట కే నల్లంతఁ బొమ్మందువో?
మున్యారాధితమైననీదు మహిమమ్ముం గూడ నాబిడ్డకున్
ధన్యత్వ మ్మిడఁజాలకున్న నిఁక నాదా రేది? కామేశ్వరీ॥ ౧౧౬.

మ॥ చదువు న్నేర్పుట పథ్యపానములు నిచ్చుల్ నేర్పుటే, నీతులన్
గుదురం జెప్పుట చుట్టకాల్పు పయిఁ గోర్కుల్ గొల్పుటే, కాఁగ నా
కుదయించెన్ గొమరుండు నీదయయొ? కర్మోద్రేకమో? హేతువై
యెదియుం దోఁపదు నిద్రలేదు నిశలం దేమందుఁ? గామేశ్వరీ॥

మ॥ పగట న్నిద్దుర, రాత్రి జాగరణమై, ప్రారబ్ధకర్మక్షయం
బగుపట్టన్ దుదిలేక నాపడెడికష్టావస్థ నీచిత్తమె
ప్పగిదిం దాఁజొరదయ్యె, నాసలుపునీపద్యమ్ములెల్లన్ వృథా
యగునో? లేక ఫలించునో కొ? కృతకృత్యత్వమ్ము కామేశ్వరీ॥

శా॥ అంబా? యీరుజచేఁ జరిత్రిపురుషుం డైయొప్పెఁ గుఱ్ఱండు, ప
ద్యంబుల్ నీపయి నిన్ని వీనికయి చేయంబూను టీదూరుజా
సంబంధమ్మునఁగాదె? చెకుత్తె, భవిష్యత్కాల మారోగ్యభో
గ్యం బౌఁగాక, గతమ్ము సర్వము నగణ్యంబౌతఁ గామేశ్వరీ॥

మ॥ ఎవరెట్లున్నను దేశపర్యటనమం దే నుండునారోజులన్
లవలేశమ్ము విచారమే యెఱుఁగ, బాల్యంబాదిగా దేశముల్
కవితాకేళికిఁ ద్రిప్పిత్రిప్పి, యిపుడేకా? యిల్లువట్టించి, తీ
తెవులా? యింతటఁ జిన్నికుఱ్ఱ కిఁక నేదీ? దారి, కామేశ్వరీ॥

మ॥ అరియేనిన్ శ్రమమందుచున్నయెడ నే హర్షింప, నిక్కమ్ము దా
నెఱుఁగు న్నీమది, శ్వాసకాసల నిటుల్ కృచ్ఛ్రాతికృచ్ఛ్రమ్ముగా
మురికంబున్ గొమరుండు కన్విపడ, నామోఁహ తెట్లు నే విందు? నె
క్కరణిన్ సంస్మృతిసేతు? బిడ్డనికి సౌఖ్యం బిమ్ము కామేశ్వరీ॥

శా॥ చావన్నన్ భయమంద, రోగమనినన్ శంకింతు, నిప్పట్ల నా
కేవ్వారేనియు నొక్కటే, వృథగ న న్నేలింకఁ బ్రేలింతు?, వే
తోఁప్రవో తాఁకి- యశమ్మొ దుర్యశమొ యేదోయొండు కైకొమ్ము,నీ
వే ‘వే’ల్పంచు నుతింతు, నెందులకు నీవేపూట కామేశ్వరీ॥


మ॥ అతిశీఘ్రమ్మునఁ బ్రోచుచో జగమునం ‘దంతాదరం బుండ దీ
స్తుతియం’దంచుఁదలంచి జాల నిటు లిచ్చోఁ జేయుచున్నావొ యీ
• స్తుతియం దాదృతి కేమి?యేను మిగులన్ శుష్కించుచున్నాఁడ,నన్
గృతకృత్యున్ బొనరింపు మింకనయినం గేల్మోడ్తుఁ గామేశ్వరీ॥

శా॥ ‘ నాకై యింత తపమ్ము మున్ను సలిపె న్నాతండ్రి, నే భక్తిచే
నాకష్టమ్మును దీర్చికోవలయు ’ నం చామీఁద నాబిడ్డ దా
నాకైంకర్యమునం గడంగుట కిటుల్ నాకైతఁ బ్రాఁకింతె? మే;
లీకావ్యార్థ మెఱుంగువిద్య రుజ యె ట్లీనిచ్చుఁ? గామేశ్వరీ॥

మ॥ కవితాపుత్రులతోడఁ దృష్టిపడి యేఁగాలమ్ము పుచ్చంగ, నీ
తెవులుంగొంటుకుమారు నిచ్చి ననుఁ గుందింపంగ నీ కర్హమే?
శివ వాఖ్యాకృతులందు, భర్త శివుఁడై చెల్వారు, మీవంటివా
రవివేకంపుఁ గృతుల్ పొనర్చు టది యన్యాయంబు కామేశ్వరీ॥
మ॥ 'కవితాగోష్ఠి త్యజించె వీఁ డిపు డెదో కల్పించినంగాని త
ద్వ్యవసాయమ్మునకుం గడంగఁ' డని నీవాత్మన్ విచారించి యీ
తెవులున్ గల్పనచేసి సారె కిటు లెంతేఁ గ్రైత సాగించెదే?
భువి, 'మార్జాలపుఁ గేళి యెల్క కుసురు ల్పోఁగొట్టుఁ' గామేశ్వరీ॥
మ॥ కవితాసంతతి దుర్భగ ప్రతతిసంగం బాచరింపంగ న
య్యవివేకమ్మున రోగమంటికొన నే నద్దాని వెన్వెంటనే
సువివేకమ్మునఁ బాఱఁదోలితి, నిఁకన్ సూనున్ గడున్బొంచునీ
తెవులుం దోలవలెం గవిత్వమున నిన్ దేలించి, కామేశ్వరీ॥ ౧౨౭
మ॥ కుజునందున్ గుజుఁ డేగ, రాహు వికఁ నేగున్ రెండుమూసాల, కీ
కుజరాహుల్ పరికించి చూచిన మహాక్రూరుల్, స్వతస్సౌమ్యుఁడై
విజయంచేయు నిఁకన్ బృహస్పతి, సుఖావిర్భూతి నీ విమ్మహా
ద్విజునంతర్దశనే నొసంగి కొమరున్ దీవింపు కామేశ్వరీ॥ ౧౨౮

శ్రీ రస్తు - నిరోగశతాయుష్య మస్తు.

చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రిగారి ప్రథమపుత్రుఁడు కామేశ్వరుని
జన్మపత్రిక.



స్వస్తిశ్రీ ఆనంద సం॥ మార్గశీర్ష బ ౯ శుక్రవారము రాత్రి గం 2-47 నిమిష
ములకు జననము. లగ్నము తుల, నక్షత్రము హస్త, చరణము తృతీయము, జననకాల
చంద్రమహాదశాశేషము ౪ సం॥ ౮, ౧౦ నెలల, ౧౫ రోజులు.

శా॥ ఈరోగం బెటుతగ్గు? బిడ్డనికి, నాయీగోడెటుల్ వోవు?, నా
యారాటం బెటుతీఱు? నీకినుక నీయవ్యాజకారుణ్య మే
పాఱన్ దోలవలెన్, భిషగ్వరులు తీర్పంజాలకున్నారు, ని
న్నారాధించితి, నాతనూజునకు సౌఖ్యంబిమ్ము కామేశ్వరీ॥ ౧౨౯.

మ॥ 'కలుగుం బుత్రులవల్ల మోక్ష' మనివక్కాణించు శాస్త్రమ్ము ని
శ్చల, మాతో స్మద్భవుఁగూర్చి కాదె? యిటు లాసాయమ్ము నీధ్యానమున్
సలుపం బూనితి నంబరో? యిదియు మోక్షప్రాప్తికే కాక యీ
యిల సౌఖ్యమ్ములకెల్ల నెల్లయగుఁగాదే? దేవి? కామేశ్వరీ॥ ౧౩౦

మ॥ జననీ? గుత్తిపురమ్మునుండి యనిపెన్ జక్రాలవంశ్యుం డొకం
డు నృసింహుండు భవల్లలాటధృతసిందూరమ్ము నాఁ బొల్చుమం
దు నెదే, నయ్యది చక్రిసై మలపి యీదోరోగరక్షస్సు; నా
తనిగేహాఖ్యను నిల్పె నీకృప కిదే తార్కాణ కామేశ్వరీ॥ ౧౩౧.

మ॥ నినుఁబూజించెడిపట్లు, నేత్రృణము నేనిన్ దాన మెవ్వారికే
ని నిడంబోయెడిపట్లఁ, బుత్రు రుజయే 'నే నుంటి' నంచున్ మదిన్
దనుకన్ శల్యమపోలె మత్సుకృత మేతద్వ్యాధికై సర్వమున్
వినియోగింపుము, నీవు సాయపడి దీనిన్ దింపు కామేశ్వరీ॥

శా॥ వ్యాపారాంతరమగ్నమానసు భవద్భక్తు న్ననున్ నేర్పుమై
నీపాదమ్ములవంకఁ ద్రిప్పుటకు నీనీచామయవ్యాజ మొం
డాపాదించి తనూజునిం గలఁచెదే, నన్యాయ మల్లైనచో
నేపాపమ్ము నెఱుంగనట్టేఁడుకదా? యీకుఱ్ఱ కామేశ్వరీ॥ ౧౩౩

శా॥ సంతానంబన? నాఁడు శ్రీదశరథక్ష్మాజాని తాఁగాంచె, నా
సంతానమ్మును బోలినట్టి దెచటన్ జన్మింపనే లేదు, త
త్సంతానమ్మున నాతఁ డేసుఖము గాంచన్నేర్చె? యోజించినన్
'సంతానంబు సుఖప్రదం' బనుట యుక్తోక్తి కామేశ్వరీ॥ ౧౩౪

శా॥ సూత్రప్రాయముగాఁ బ్రవర్తనము నెచ్చోఁ జేయునా కీదృశున్
బుత్రుం గల్పనఁ జేసి సారె విసువుం బుట్టింతువే? నీకృపా
పాత్రుండంగద? తల్లి రో? సుతు నెటో ప్రారబ్ధకర్మార్తు స
ద్గాత్రున్ బూర్ణబలున్ బొనర్చి యిటుపైఁ గాపాడు కామేశ్వరీ॥

శా॥ కాలం బింకను దీఱకే మునుపు స్వర్గంబేగ నా ప్రాణముం
బోలంజాలినవాఁడు తిర్పతి, సుఖంబుం బొందుచున్నాఁడు నా
కాలం బీగతి నేగుచున్నది వృథా కష్టమ్ములపాలై, సుతుం
బాలింపంగదవమ్మ? రోగము త్యజింపంజేసి కామేశ్వరీ॥ ౧౩౬

మ॥ 'వడుగుంజేయుద' నన్న నీ లోసఁగ దీక్షాసామయం బిట్టియీ
చెడురోగమ్ము వివాహమున్ సలుపువాసిన్ గూర్చు టెట్లమ్మ? నీ
యడుగుల్ మ్రొక్కెద దీని కేదో యొకమందంచున్ గనంజేసి నా
కొడుకుం బ్రోవఁ గదమ్మ? నీకొడుకు బాగుం గోరి కామేశ్వరీ॥

మ॥ ఋతువుల్ వచ్చుచుఁ బోవుచున్న వొకటేరీతిన్ రుజాశాంతి యే
ఋతువున్ జేసినయట్లు లేదు; సుఖియై యెప్డేని బిడ్డండు వ
ర్ధితుఁడౌనే? కలనేని దెల్పుము, మనోదీనత్వమున్ బాపు, మా
శ్రితుఁడ న్నీకు నను గ్రహింపుము సుతశ్రీ నిల్పి కామేశ్వరీ॥ ౧౩౮

శా॥ 'అల్లుం డీతఁడు మా' కటంచు సుతుఁ గన్యాదాత లాడంగ, నా
యుల్ల మ్మొండొకభంగి నుండు, నలవా రుత్సాహమున్ జూప నే
మెల్లన్ మిన్నకయుందు, నీరుజకు నేమే నడ్డు కల్పించి త
త్సల్లాపమ్ముల కుత్తర మ్మిడుసుడుల్ సాగింపు కామేశ్వరీ॥ ౧౩౯

మ॥ ధరలో 'దుష్కరదుస్తరప్రభృతులౌ తత్తన్మహాకార్యముల్
నెఱవేఱున్ దప మాచరించుకతన న్నిక్క' మ్మటంచున్ భవ
చ్చరణారాధన సల్పుచుంటిని యథాశక్తిన్, గుమారామయో
త్తరణం బెంతదురాపమేని యిఁక సిద్ధం బంబ? కామేశ్వరీ॥ ౧౪౦

—:కలగూరగంప:—

—;o:—

సనాతన వేదమతానుయాయుల కొకవిన్నపము.

ఆర్యులారా! సనాతనధర్మానుయాయులారా! శ్లో॥ కలౌ పంచ సహస్రాణి జాయతే వర్ణసంకరః- యను న్యాయము మేరకు కలి అయిదువేల వత్సరము లయినది. వర్ణసంకర మారంభమై, జాత్యంతర వివాహ విధవావివాహాది దుష్టశాసనములు చేయించు బ్రహ్మసమాజ ఆర్యసమాజ దివ్యజ్ఞానసమాజము లేగాక గాంధిమత మొకటి బయలు దేరి స్వరాజ్యనిమచే అస్పృశ్యతానివారణబోధ మొదలిడినది. పైన వ్రాసిన విధవాపునర్వివాహాదులు యిష్టమున్నవారు చేసుకొనవచ్చు ననుటచే ఆశాసనము లొనరించునపుడు సనాతన ధర్మానుయాయులు (పూర్వాచారపరాయణులు) వుపేక్షవహించుటచే యక్స్పార్టిడిక్రిల వలె ఐచ్ఛికశాసనములయినవి. ఇదియే మంచిమార్గమని గుర్తెరింగిన ఆర్య బ్రహ్మాది మతస్థులగు హారవిలాసశారదా ముత్తులక్ష్మి గారు మున్నగు శాసనసభ్యులు పనిలేనిమంగలి పిల్లితలగొరిగినట్లు లోకక్షేమ మనుమిషతో నిపుడు బాలబాలికావివాహ గర్భాధానవయో నిర్ణయశాసనము లొనరించుటకు బిల్లులు మూచేసియున్నవారు. అది శాస్త్ర వేదవిహితములని కొందరు జమీందారుల ప్రోత్సాహముచేతను మరికొందరు స్వబుద్ధిపూర్వకముగను శాస్త్రవాదన చేయుచున్నారు. మనలోని కొందరు పండితులు శ్రీమద్వ్యాసజైమిన్యాది సూత్రముల కును శ్రుతిస్మృతి పురాణాదులకును వ్యాఖ్యలు రచించిన శ్రీమచ్ఛం కర విద్యారణ్య మాధ్వ రామానుజాది మతకర్తలు (నిబంధనకర్తలు) చూపినమార్గముల నన్వేషించి ఖండించుచు వ్యాసములు వ్రాయు చున్నారు- ఈయిరుతెగలవారిలో సంఘసంస్కర్తల వాదమునకు బలము శ్రుతిస్మృతుల కపార్థములుచేయుట యొకటియె. మనకన్నవో శాస్త్రము ఆచారము నను రెండువిధముల బలముగలదు. మూడవది

శ్రీమద్విక్టోరియా మహారాజ్ఞిగారియొక్కయు వారిపుత్రులగు ఎడ్వర్డు పౌత్రులగు జార్జిప్రభువులయొక్కయు వాగ్దానమును అయియున్నది. నాల్గవది వైసురాయిగారి పీటోఅధికారమైయున్నది. అయితే మన మిపుడు గాఢనిద్రావస్థలోనుండి ముందుయీశాసనములవలన కలుగ బోవు ధనమానభంగములను లక్ష్యముచేయకున్నాము. ధర్మశాస్త్రాను కూల పత్రికాధిపతులేమి అందు వ్యాసములు వ్రాయు యింగువ వెంకట సీతారామయ్యగారివంటి లోకానుభవశాలులేమి శాస్త్రలోక జ్ఞానములతో మనల నెంతహెచ్చరించినను ఎర్రమింగినపాములవలే మందమతులమై కార్యాకార్యముల నరయజాల కున్నాము. అయితే శ్రీ మ త్కుం భ కో ణ శం క ర పీ ఠా ధి ప తు లు ను దర్భాంగా కాశీమహారాజులును నవంబరునెల మొదటి వారములో సర్వమతాలవాలమైన కాశీపట్టణమున పండితవిద్వత్సభ గూర్చియు న్నారు. ఆసభకు పలుదేశములనుండి పండితాఖండలు లరుదేరియు న్నారు. అట్టి పండితులలో కొందరకు స్వార్జితధనము గలదు మరి కొందరకు శ్రీపుష్పగిర్యాది పీఠాధిపతులు ద్రవ్యసహాయమొనరించు చున్నారు. బ్ర॥ వేమూరి నృసింహశాస్త్రి జానపాటి పట్టాభిరామ శాస్త్రి మున్నగు పండితాగ్రేసరులు శ్లో॥ విద్వత్సు దారిద్ర్యతా యను న్యాయముమేరకు ధనములేక నివురుగప్పిన నిప్పులవలె నడగియుండవల సినవారై యున్నారు గాన నోఆస్తికమహాజనులారా మీకు నేజేయు విన్నపమేమన - మనపూర్వులు వేద శాస్త్రవిద్యాప్రవీణులగుటచే అట్టివేదశాస్త్ర పరిపాలకులగు ప్రభువులు మన పూర్వులకు అగ్రహార ములు యీనామభూములొసంగిరి. ఇటీవలిప్రభువులును శ్లో॥ స్వద త్తాద్ద్విగుణం పుణ్యం పరదత్తానుపాలనమను నీతిమేరకు మన భూముల నట్లె మనల ననుభవింపజేయుచున్నారు. అయితే స్వకర్మసూత్ర గ్రథితోహి లోకః యన్నట్లు కొందరు అగ్రహారాదులన్యాక్రాంతముచేశి

వను పలువురు భూస్వాములు ఆర్థికసంపదలో నున్నారు. మరికొంద రాభూములవలననే ఆంగ్లేయవిద్యార్జనచేసి తద్వారా ద్రవ్యార్జన పరులై యున్నారు. "వేదమూలమిదం బ్రాహ్మ్య" మనుధర్మమవలంబించినవారి సంతతివారమై వేదశాస్త్రములకొరకివ్వబడిన భూము లిప్పటి కనుభవించుచు కొందరు ఆభూములమ్మినను తద్ధనముతో విద్యాభివృద్ధి ధనాభివృద్ధి కుటుంబవృద్ధినొందినమరికొందరు యిపుడు నిర్బంధశాసనములకొరకు ధనము వెచ్చించుట ధర్మము. అత్యవసరముగాన మనరాబడిలో రూపాయికొకమూడుపైసలు చందానిచ్చి ఆధనముతో అసెంబ్లిలోపునర్విచారణకువచ్చిన గర్భాధానవివాహవయోనిర్ణయశాసనములు పాసుగాకుండునట్లు మనపూర్వాచారపరాయణులు (వర్ణాశ్రమధర్మతత్పరులు) పలువిధముల ప్రయత్నముల చేయవలసియున్నది. ఇట్లుండ రిత్తురాయనిన మనలోని లుబ్ధాగ్రేసరచక్రవర్తుల నటుంచి వర్ణాశ్రమ ధర్మాభిరతులే తమతమ అగ్రహారాదిభూములవల్లను నిల్వధనముల వల్లను నుద్యోగాదిమాసవేతనములవల్లను మరియితరాదాయముల వల్లను వచ్చు నికరాదాయముపై రూపాయికి మూడుపైసలు వేదమతోద్ధరణకై యిచ్చుట కంగీకరించి మనలో కొందరు నాయకులు ఆయాజిల్లా తాలూకాఫిర్కాలవారిగా సభలుగూర్చి ఆయాసభలకు ప్రెసిడెంటు శక్రటరీమున్నగుసభాధిపతుల నెన్నుకొని అందుగల ఘరానామనుష్యులవద్ద నిల్వయుంచినధనమునకు క్రమమయిన లెక్కయుంచి అవసరమైనఖర్చులుచేయుట మిక్కిలి అవసరము. ఇట్లు ప్రస్తుతమున ధనమానములు గోల్పోవనున్న గర్భాధానవివాహశాసనములు యేదేని కారణాంతరములచే ప్రభుత్వమువారు పాసుచేసినచో పార్లమెంటువరకు మనము పోరాడవలసియున్నది; యిదిగాక యిపుడు గౌరుగారు మన వేదమతానుయాయులు యిహమందేగాక పరలోకమందునను గూడ బంధవిచ్ఛేదముగాదని నమ్మిన వివాహబంధవిచ్ఛేద

మునకై మరియొకబిల్లుగూడ వ్రాయుట కనుజ్ఞనొందినట్లు పత్రికలలో
చదువుచున్నారముగదా ! వేశినరాయి వేశిన వెఱ్ఱివాడైన గెల్చునను
సామెతమేరకు మనమిపుడు యీస్వల్పచందానిచ్చి పనిచేయుట కుపే
క్షవహించినచో మనల వెంటడగిలి మనశత్రువులు మన ధనమాన
ములు హరింపజేతురుగావుననె సాక్షా చ్ఛంకరవేదవ్యాసరూపులగు
శ్రీ దర్భాంగాకాశీమహారాజులు సర్వమతవిద్యానిలయమగు కాశీ
పత్తనమున ధనమనోవ్యయముల కోర్చి వేలకొలది పండితాఖండలు
లను ఆస్తికపీఠాధిపతులను గూర్చి మన పూర్వవర్ణాశ్రమధర్మముల
నట్లె యుంచుటకు తీర్మానించినారు. మనకోర్కెయు నయ్యదియే
గదా. ప్రస్తుతము గాంధి పలుదేశములు తిరిగి దేశాభివృద్ధిమిషతో
స్త్రీల పుస్తెలుసహా పుణికి త్రెంపించి లక్షలాది ద్రవ్యముగూర్చి
అస్పృశ్యతానివారణమనుపేర మనబావులు సత్రములు దేవాలయా
దుల నపవిత్రమొనరింప నుంకించుచుండగా వాని నాపుటకై మనమీ
పాటి త్యాగమొనరింపకున్నచో మనశత్రు లిపుడే మనల పరిహాసోక్తు
లాడకమానరు ఈకార్యము గట్టెక్కినచో ముందొక పైసాపందు
తోనే రాగలబాధల వారించుకోగలము. మనసనాతనధర్మసౌధమును
గూల ద్రోయనుంకించుచున్న బ్రహ్మ ఆర్య దివ్యజ్ఞాన గాంధిమత
ముల నెదుర్కొనుట కికనైన శ్రద్ధవహించి మూడుపైసలచందా
మున్ముందొసగి తదుపరి పైసాఫండు నిల్వఫండుకొరకు సమకూర్చు
దము. నెహ్రూప్రణాళిక రాజకీయాభిమాను లంగీకరించి పనిచేయు
చున్నట్లె శ్రీకాశీ అఖిలభారతవర్షీయ బ్రాహ్మణమహాసభాతీర్మాన
ముల నమలులోనుంచుటకై మీఆయమునకు తగిన వ్యయరూపముగ
చందానొసంగుబుద్ధి యొసంగుటకై సర్వేశ్వరు ప్రార్థించు

ప్రాక్టికలువాది మండ చినవెంకయ్య.

చంద్రికా ప్రెస్.

౯ గోటేటి వేణుగోపాలరావుగారు, పోలీసుసర్కిలినస్పెక్టరు, నర్సారావుపేట.

౧౦ నారాయణరావుగారు, దాతారుపల్లె

౧౧ రంగరాజు గోపాలకిషన్ రావు దేశముఖుగారు-పాపురం.

౧౨ జూలూరి వెంకటరత్నంపంతులుగారు, గుంటూరు

౧౩ భాస్కరరాయుని వెంకట రామయ్యగారు, వంగపల్లి

౧౪ బుడంపాటి సుబ్బయ్యగారు, మర్చంట్, కాకినాడ

౧౫ బేలూరి రామన్న గుప్తగారు, సదాశివునిపేట

౧౬ రాచూరి సుబ్బయ్యగారు - శ్రీ శ్రీ విరూపాక్షసంస్థాన ప్రధానమంత్రి

౧౭ ఘంటంభట్లగారి వెంకటభుజంగముగారు - ముసలాపురం

౧౮ తిగుళ్ళ కృష్ణారెడ్డిగారు. పటేలు - ముసలాపురం

౧౯ కప్పగంతు సుబ్బారావుగారు - పోలీసుసబినస్పెక్టరు - కొమ్మూలపాడు.

౨౦ రంగావఝ్ఝల రంగయ్యగారు, నర్సారావుపేట

౨౧ శ్యామాపంతుల గోపాలరావుగారు - హైదరాబాద్.

౨౨ తిరుమలనల్లాన్ చక్రవర్తి వరదాచార్యుల అయ్యవార్లంగారు - శాతాపురం.

౨౩ కన్నయ్యగారిసంగయ్యగారు-ముసలాపురం

౨౪ తాళ్వెలిమ లింగన్న మొకద్దంగారు-గడిపెద్దాపురం

౨౫ కిషన్ రావు దేశపాండ్యాగారు తాళ్ళపల్లి

౨౬ వెంకటరాజయ్య, మక్తేదారుగారు - సీతారాంపురం

౨౭ సుబ్బారెడ్డి దేశముఖుగారు, క్షీరసాగరం.

౨౮ కుంటపల్లి రామారావుగారు, సంగెం.

౨౯ చివుకుల శ్రీరామశర్మగారు- నాగులుప్పలపాడు

౩౦ రాయచూరి బండేరావుగారు, అయినాపురం.

౩౧ గజవాడ వెంకటాచార్యులుగారు, అల్లాదుర్గము

౩౨ కొండంభట్లగారి వెంకన్న గారు. గుమ్మడిదల

౩౩ లింగాల సీతారామరెడ్డి బండారెడ్డి దేశముఖుగార్లు-నారాయణపురం

౩౪ చెన్నూరి నరసింహారావు దేశపాండ్యాగారు-పెదవీడు.

౩౫ కందాళం కేశవాచార్యులుగారు-కిచ్చన్నపల్లె.

౩౬ కుంటపల్లి అమృతరావుగారు-సంగెం.

౩౭ మాణిక్యంగారి బాలచంద్రయ్యగారు-హైదరాబాద.

౩౮ చేకులపల్లి కృష్ణారెడ్డిగారు, కేశవాపురము.

అభినవసరస్వతి

సంపాదకుఁడు - నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు

జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములును వ్యాసములును బ్రకటింపఁబడును. చందా సం॥ 1 కి రు ౩-0-0

ఈ కార్యస్థానమున వెలకుదొరకు పుస్తకములు.

1	కరిణీకోద్ధారిణి [పూరె వీరభద్రకవి]	...	0	4	0
2	వాసంతికాపరిణయ నాటకము	...	0	4	0
3	చమత్కారమంజరి (సింహాద్రి వెంకటాచార్యులు)		0	4	0
4	విరూపాక్షపీఠగురుపరంపర	...	0	2	0
5	నీతిగీతులు (సుమతిశతకమునకు సంస్కృతము)	...	0	2	0
6	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము		0	2	0
7	విగ్రహారాధన ఖండనఖండనము	...	0	4	0
8	చిత్తూరుజిల్లాతీర్పు విమర్శనము (పత్రికాధిపతి)	...	0	4	0
9	సంగదోషము	...	0	3	0
10	అస్పృశ్యతానివారణ ఖండనము(మల్లాది రామకృష్ణచయనులుగారు)		0	8	0
11	వత్సలనీతిశతకము	...	0	1	0
12	నర్సారావుపేట శతావధానము (తిరుపతివెంకటీయము)		0	3	0
13	వైశ్యశబ్దవిచారము	...	0	2	0
14	పురశ్చరణము	...	0	2	0
15	శంతనురాజచరిత్ర	...	0	14	0
16	వర్ణవ్యవస్థ	...	0	4	0
17	స్వర్ణకారవ్యవహారము	...	1	8	0
18	శుద్ధాంధ్రహరిశ్చంద్ర చరిత్రము	...	0	10	0
19	అభినవశాకుంతల నాటకము	...	0	8	0
20	నూతనసంహిత-ఆంధ్రము	...	2	0	0
21	స్కాందమహాపురాణాంతర్గతనాగరఖండము (౧ సంపుటము)		1	0	0
22	డిటో నాగరఖండము (౨ సంపుటము)		1	8	0
23	డిటో నాగరఖండము (3 సంపుటము)		1	8	0
24	భారతీయప్రబోధము (పిడుపాటి చిదంబరశాస్త్రి)		0	4	0
25	ధర్మనిర్ణయము.		0	4	0
26	భారతకథాతత్త్వనిర్ణయము(మల్లాదిరామకృష్ణవిద్వచ్చయనులుగారు)		0	4	0

అభినవసరస్వతీకార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్లపోస్టు,

గుంటూరు జిల్లా.